

# మొండి ఘటాలు

"గురుమూర్తీ! మిమ్మల్ని నిద్దరినీ గాభరా పెట్టాలని నా వుద్దేశం కాదుకాని, నిజం చెప్పాలిసొస్తే ఈ యింట్లో వుండే ఆ చివరి తూర్పు వేపుగదిలో ఎప్పుడూ దయ్యం ఒకటి తిరుగుతూంటుంది" బోసి నోటిని తెరిచి వికృతంగా నవ్వాడు పంతులు. గురుమూర్తికి నిజంగానే ఒళ్ళు జలదరించింది. ఆరోజే నేనూ గురుమూర్తి పంతులును చూడబోదామని [illegible] పరిచయంలో గురుమూర్తి ప్రాణస్నేహితులు అయ్యాం కూడాను. నేను కేవలం పంతులు మేనల్లుణ్ణి అయినా, చిన్నప్పటి నుంచి చాలా యిదిగా ఉండటంవల్ల మామయ్యా అంటం మానేసి నేనుకూడా ఆయన్ని పంతులనే పిలిచేవాణ్ణి.

రాత్రి పదిగంటలైంది అప్పటికి [illegible] పంతులు చుట్ట ముట్టించాడు [illegible] నేనూ గురుమూర్తీ పక్క పలుకులు [illegible] తూ వాకిట్లోకి వచ్చాం. పంతులు మహా వాగుడుమనిషి. మేం రావటం చూసి పంతులు ఒక్కసారి చిన్న దగ్గు దగ్గి తన పక్కనే అరుగుమీద చోటుచేశాడు. కూర్చోటానికి ఏదో పిచ్చాపాటీ మాట్లాడుతూంటే పన్నెండు కొట్టింది. అకస్మాత్తుగా గురుమూర్తి సంభాషణను దయ్యాల్లోకి దించాడు. పంతులు కూడా ఆ విషయంలో మంచి ప్రవేశం ఉందని చెప్పటానికన్నట్టు చుట్ట పారేసి ఖాండ్రించి రెండుమూడు సార్లు 'తుప్పుక్కు' 'తుప్పుక్కు' మని ఉమ్మేసి కథ ప్రారంభించాడు.

"ఏమిటి పంతులూ! ఏమన్నావు, ఈ యింట్లో మీ గదిలో దయ్యం తిరుగుతూంటుందా?" గురుమూర్తి తెల్లబోయి మెల్లగా అన్నాడు. వణుకుతో పిరికివాడేమో, ఒళ్ళు ముచ్చెమటలు పోసింది.

"అంటే నా కర్థం కావటం లేదు దయ్యం తిరుగుతూంటుంది ఆ తూర్పువేపు గదిలో అని నేను చెప్తాంటే, మళ్ళీ అదే ప్రశ్నా" పంతులు మొండి కొరకొరలాడాడు. "విను. కథంతా వింటే నీకే తెలుస్తుంది.

[illegible] అద్దెకిచ్చాను ఎవరో ముప్ఫై యేళ్ళ పెద్దమనిషి! మాధవయ్యగారని పేరు! వాళ్ళు ఒక సంవత్సరం వరకంటూ అద్దెకు పుచ్చుకుని, నాలుగు నెలలు ఉన్నాడో లేదో సంవత్సరాది పండుగ పూట 'తుటుక్కు' మని ఆయన మా యింట్లో పని చేసే నౌకరును చంపేశాడు! ఘోరంగా చంపేశాడు!..." పంతులు గొంతుక [illegible]

"చంపేశాడూ? మీ నౌకరును చంపేశాడూ? ఎలా చంపేశాడు! చంపెయ్యటం కష్టం కాదూ!" గురుమూర్తి భయంతో గొణిగాడు.

"ఎలా చంపేశాడో నాకైతే తెలీదు. మాధవయ్యకూడా తరవాత ఆ విషయం నాతో ప్రస్తావించలేదు. అసలా తూర్పువేపుగది రెండో అంతస్తులో వుంది కదూ. ఆ గదికి సరాసరి ఎదురుగ్గా కిందంతస్తులో యింకో గది వుంది. మా నౌకరు ఆ గది పంచలో పడుకుంటూండేవాడు. ప్రకృతంగా వాడికి ఏదో పిచ్చిపాటలు పాడటం సరదా. మాధవయ్యకి మహా చిరాకు శబ్దం అంటే. అంచేత నేను ఈ క్రింది విధంగా ఊహించాను. ఆ సంవత్సరాది రాత్రి మా నౌకరు ఆ పంచలోంచి ఆరుబయటకు వచ్చి అక్కడ వెల్లకిలా పడుకుని పాటలు ప్రారంభించాడు. మాధవయ్యకు మహా చిరాకు పుట్టి, వాడు నోరు తెరిచినప్పుడు మాంఛి నిప్పుకణికలాంటి ఇనపగుండు (అప్పటిదాకా బొగ్గుల కుంపటిలో ఎర్రగా ఒచ్చేట్టు కాల్చాడు) పటకారుతో పట్టుకుని, గురి చూసి వాడి నోట్లోకి ఒదిలిపెట్టాడు. అది వాడి నోట్లోకి ఏమాత్రం గురితప్పకుండా పడటం, వాడు పిచ్చికేక వేసి గుక్కతేలెయ్యటం ఒక్కసారి జరిగింది. ఇంతకంటె వేరు విధంగా చంపటానికి అక్కడ అవకాశం కనిపించదు. పైపెచ్చు రెండుమూడు సార్లు మాధవయ్య ఆ గుండును మా నౌకరు కళ్ళల్లోకి

